

బాలికలు భళా..!

- ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిల హవా
- ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత 76 శాతం
- ప్రథమ సంవత్సరంలో 68 శాతం ఉత్తీర్ణత
- జిల్లాలో పెరిగిన ఉత్తీర్ణత శాతం

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12:

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో బాలికలే అగ్రస్థానంలో నిలిచారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో కర్నూలు జిల్లా 76 శాతం ఉత్తీర్ణతతో 12వ స్థానంలోనూ, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో కర్నూలు జిల్లా 8వ స్థానంలో నిలిచింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్సులో మొత్తం 17,294 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, ఇందులో 13,210 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇది గత ఏడాది కంటే 10 శాతం ఎక్కువ. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జనరల్ కోర్సులో మొత్తం 19,818 మంది విద్యార్థులు హాజరు కాగా, 13,394 మంది ఉత్తీర్ణులై 68 శాతంతో రాష్ట్రంలో 10వ స్థానంలో నిలిచారు. ఇది గత ఏడాది కంటే 13 శాతం ఎక్కువ.

ఉత్తీర్ణత శాతం పెరిగింది

గత సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలను పరిశీలించినట్లయితే.. జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెరిగింది. గత ఏడాది ఉమ్మడి జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ కోర్సులో 29,772 మందికి గానూ 16,638 మంది పాసై 56 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ఈ ఏడాది 19,818 మందికి గానూ 13,394 మంది పాసై 68 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో గత ఏడాది 26,980 మందికి గానూ 17,719 మంది పాసై 66 శాతం సాధించగా.. ఈ ఏడాది 17,294 మందికి గానూ 13,210 మంది పాసై 76 శాతం సాధించారు. గత ఏడాదిని పోల్చుకుంటే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 13 శాతం, ద్వితీయ సంవత్సరంలో 10 శాతం ఉత్తీర్ణత అదనంగా పెరిగింది.

- ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి, ఆర్ఐఓ



కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలు

కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు మంచి మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. జిల్లాలో చిన్నటేకూరు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో నాగ కార్తీక్ రెడ్డి (463/470) మార్కులు, బి.మధుసూదన్ (457/470), మిద్దె హేమంత్ నాయక్ (456/470), బి.నవదీప్ 456/470 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ జూనియర్ విభాగంలో ఎస్.నితీష్ నాయక్ (428/440), గడి సురేంద్ర (426/440), బోగి వికాస్ కుమార్ (425/440) మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఎంపీసీ విభాగంలో బి. గురుప్రసాద్ (980/1000), కె.రఘుసాయి (976/1000), మేకల లోకేష్ కుమార్ (975/1000) సాధించారు. సీనియర్ బైపీసీ విభాగంలో పి.వెంకటఅజయ్ కుమార్ (981/1000), పేరుపోగు సంతోష్ కుమార్ (972/1000), ఎన్‌కే సద్గురు (963/1000) మార్కులు సాధించి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారు. అలాగే ఎంపీసీ సీనియర్ విభాగంలో 990 మార్కులతో రుసుం సుమన్, బైపీసీ విభాగంలో కె.షమ్రీన్ తబస్సుమ్ (988/1000) మార్కులు, జే.మృదుల (985/1000) మార్కులు సాధించారు. అలాగే టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో సీనియర్ ఎంపీసీ విభాగంలో మాచాని వైష్ణవి (961/1000) కటికె జావీద్ (961/1000) సాధించారు.


నాగ కార్తీక్ రెడ్డి (ఎంపీసీ, ఫస్టియర్ 463/470)


డి.మధు సూదన్ (ఎంపీసీ, ఫస్టియర్ 457/470)


వి.గురుప్రసాద్ (ఎంపీసీ, 980/1000)


కె.రఘుసాయి (ఎంపీసీ, 976/1000)


అజయ్ కుమార్ (బైపీసీ, 981/1000)


సంతోష్ కుమార్ (బైపీసీ/ 972)


రుసుం సుమన్ (ఎంపీసీ/ 990)


తబస్సుమ్(బైపీసీ/988)


జే.మృదుల(బైపీసీ/985)

ఐదేళ్ల ఫలితాలను పరిశీలిస్తే...

సంవత్సరం	మొదటి సంవత్సరం			రెండో సంవత్సరం		
	విద్యార్థులు	పాస్	పర్సెంటేజ	అప్పియర్డ్	పాస్	పర్సెంటేజ
2019	35,434	19,903	56 శాతం	31,113	22,263	72శాతం
2020	38,524	19,530	51 శాతం	32,003	18,842	59 శాతం
2021	కొవిడ్ కారణంగా పరీక్షలు జరగలేదు					
2022	33,002	15,602	47 శాతం	30,913	17,031	55 శాతం
2023	29,772	16,638	56 శాతం	26,980	17,719	66 శాతం
2024	19,818	13,394	68 శాతం	17,294	13,210	76 శాతం ఉత్తీర్ణత

యజమాన్యాల వారీగా కళాశాలల ఫలితాలు ఇలా...

జిల్లాలోని 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 3,287 మంది విద్యార్థులు హాజరు కాగా, 1,264 మంది పాసై 38 శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 2,397 మంది విద్యార్థులకు గాను 1,314 మంది పాసై 55 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ కోర్సులో 182 మంది పరీక్ష రాయగా, 162 మంది పాసై 90 శాతం నమోదు కాగా, ద్వితీయ సంవత్సరంలో 141 మందికి గాను 128 మంది పాసై 91 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎనిమిది ఏపీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 658 మందికి గాను, 588 మంది పాసై, 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 718 మందికి గాను 633 మంది పాసై 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. 16 ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 1133 మందికి గాను 642 మంది పాసై 57శాతం, ద్వితీయ సంవత్సరంలో 1218 మందికి గాను 725 మంది పాసై 60 శాతం ఉత్తీర్ణత సాధించారు. బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 124 మందికి గాను 120 మంది పాసై 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 103 మందికి గాను 97 మంది పాసై 94 శాతం సాధించారు. జిల్లాలోని 26 కేజీబీవీ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 475 మందికి గాను 270 మంది పాసై 57 శాతం, ద్వితీయ సంవత్సరంలో 381 మందికిగాను 250 మంది పాసై 66శాతం సాధించారు. జిల్లాలోని నాలుగు ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ జూనియర్ విభాగంలో 458 మందికి గాను 263 మంది పాసై 57 శాతం, ద్వితీయ సంవత్సరంలో 350 మందికి గాను 226 మంది పాసై 65 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలోని 77 ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 13,503 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 10,085 మంది పాసై 75 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 11,986 మందికి గాను 9,837 మంది పాసై 82 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మే 24 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష మే 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు కొనసాగుతాయి. సప్లిమెంటరీ పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష ఫీజును ఈ నెల 18 నుంచి 24వ తేదీలోగా చెల్లించాలి. ఫలితాలపై సందేహాలు ఉన్న విద్యార్థులు రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు అవకాశం కల్పించారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 1 నుంచి 4వ తేదీ వరకు జరుగుతాయని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

బనవాసి ఏపీఆర్‌జేసీలో వంద శాతం ఉత్తీర్ణత

ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 12: మండల పరిధిలోని బనవాసి ఏపీఆర్‌జేసీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 97 మంది విద్యార్థినులకు గాను 97 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సర ఫలితాల్లో 132 మంది విద్యార్థినులకు గాను 128 మంది ఉత్తీర్ణతను సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ప్రీతి 1000 మార్కులకుగాను 984, స్వప్నప్రియ 980, చరిత 979 మార్కులు సాధించారు. అలాగే బైపీసీలో సాయిలిఖిత 981, అమూల్య 979, హనీష 978 మార్కులు సాధించారు. ఎంఈసీలో మౌనిక 946, శ్రావణి, లక్ష్మి 939, గాయత్రి 937 సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. అలాగే మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 470 మార్కులకు గాను రష్మిత 464, ధృతిక 462, సోను, ప్రవల్లిక 461 మార్కులు సాధించారు. బైపీసీలో 440 మార్కులకు గాను రెడ్డివీణ 433, పల్లవి 432, నజహత్ నఫీస్ 431 మార్కులు సాధించారు. ఎంఈసీలో వైష్ణవి 488, నాగయశోద 477, మేఘన 468 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారన్నారు.


ప్రీతి


సాయి లిఖిత


మౌనిక

నిర్మలమైన చదువు

- ఆంధ్రజ్యోతి కథనంతో స్పందించిన కలెక్టర్
- నిర్మలను ఇంటర్‌లో చేర్పించిన వైనం..
- ఫస్టియర్ బైపీసీలో 421 మార్కులు
- స్ఫూర్తిగా నిలిచిన కేజీబీవీ విద్యార్థిని

ఆదోని రూరల్, ఏప్రిల్ 12: ఆస్పరి కస్తూర్బా బాలికల విద్యాలయంలో జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్.నిర్మల 421/440 మార్కులు సాధించి శభాష్ అనిపించుకుంది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని నిర్మలను కలెక్టర్ జి.సృజన శుక్రవారం అభినందించారు. 2021-22 విద్యాసంవత్సరంలో పదో తరగతి పరీక్షలో నిర్మల 537 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. అయితే ఆర్థిక పరిస్థితులతో నిర్మలను తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివించలేకపోయారు. దీంతో చదువు ఆపేసి తల్లిదండ్రులతో పాటు రోజు కూలీకి వెళ్తుండేది. ఉన్నత చదువులకు చదివించాలని గ్రామానికి వెళ్లిన అధికారులతో నిర్మల వేడుకుంది. గతేడాది జూన్ 28వ తేదీన ఆంధ్రజ్యోతి 'ప్లీజ్.. మా అమ్మకు మీరైనా చెప్పండి' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురించింది. కథనానికి స్పందించిన కలెక్టర్ నిర్మలకు భరోసానిచ్చారు. ఆమెను తాను చదివస్తానని ముందుకొచ్చారు. కూలి పనులకు వెళ్తున్న విద్యార్థిని నిర్మలను ఆస్పరి కేజీబీవీలో ఇంటర్ బైపీసీలో చేర్పించారు. కలెక్టర్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్మల కష్టపడి చదివింది. తాజాగా శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో నిర్మల 421/440 మార్కులు సాధించింది. ఇదే స్ఫూర్తిని మున్ముందు కూడా కొనసాగించాలని కలెక్టర్ నిర్మలకు సూచించినట్లు జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ విజయజ్యోతి కుమారి తెలిపారు.


కలెక్టర్ సృజనతో విద్యార్థిని నిర్మల


ప్లీజ్.. మా అమ్మకు మీరైనా చెప్పండి
ఆంధ్రజ్యోతిలో గతేడాది జూన్‌లో ప్రచురితమైన కథనం

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

పరీక్షల్లో ఫెయిల్ కావడమే కారణం

నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 12: ఇంటర్ పరీక్షా ఫలితాల నేపథ్యంలో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. బంగారు భవిష్యత్‌కు చదువు ఒక ఆధారమేగాని, పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితాన్ని రద్దు చేసుకోనవసరం లేదనే అవగాహన లోపించడమే దీనికి కారణం. నంద్యాల పట్టణం కాళికాంబ దేవస్థానం వీధికి చెందిన రజిత(17) శుక్రవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. శ్రీనివాసులు, కుమారి దంపతుల కూతురు రజిత నంద్యాలలోని ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో సీనియర్ ఎంపీసీ చదివింది. శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ అయింది. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం నంద్యాల సర్వజన వైద్యశాలకు తరలించారు. తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈవీఎంల రాండమైజేషన్

కలెక్టర్ జి.సృజన



కర్నూలు(కలెక్టరేట్), ఏప్రిల్ 12: సాధారణ ఎన్నికలు-2024 కార్యక్రమలో భాగంగా ఈవీఎంల మొదటి రాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.సృజన పర్యవేక్షించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్స్‌లో అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల ఈవీఎంల కేటాయింపు కోసం జరుగుతున్న ఈవీఎంల మొదటి విడత రాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు, ఒక పార్లమెంటు నియోజకవర్గానికి ఎన్నికల నిర్వహణ కోసం ఈవీఎంల మొదటి రాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించి ఆయా నియోజకవర్గాలకు పోలీస్ బందోబస్తు మధ్య తరలించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల కోసం 3,354 బ్యాలెట్ యూనిట్‌లు, 2,740 కంట్రోల్ యూనిట్లు, 3,300 వీవీప్యాట్ మిషన్లను అందుబాటులో ఉంచామన్నారు. కర్నూలు పార్లమెంటుకు 3,355 బ్యాలెట్ యూనిట్లు, 2,741 కంట్రోల్ యూనిట్లు, 3,292 వీవీప్యాట్ యూనిట్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 80 బ్యాలెట్ యూనిట్లు, 80 కంట్రోల్ యూనిట్లు, 80 వీవీ ప్యాట్‌లను రిజర్వ్‌లో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, ఆర్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వెల్దుర్తి ఎంపీపీ రాజీనామా

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 12: వెల్దుర్తి ఎంపీపీ బి. సరళ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకే జడ్పీ సీఈఓ నాసర రెడ్డికి ఆమె శుక్రవారం తన రాజీనామా లేఖను అందజేశారు. అనారోగ్య కారణాల వల్ల తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె లేఖలో పేర్కొన్నారు. లేఖ అందిన వెంటనే జడ్పీ సీఈఓ రాజీనామాను ఆమోదించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎంపీపీ ఎన్నిక నిర్వహించడానికి వీల్లేదు. అందుకే ఎంపీపీ స్థానానికి ఉపాధ్యక్షులుగా ఉన్న ఇద్దరిలో ఒకరిని తాత్కాలికంగా నియమించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జడ్పీ సీఈఓ ఎన్నికల సంఘానికి నివేదికలు పంపించారు.

బీసీలకు రక్షణ ఇవ్వలేకపోయిన వైసీపీ

ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు


మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి నాగరాజు

నందవరం, ఏప్రిల్ 12: ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి కురువ నాగరాజు ఆరోపించారు. శుక్రవారం నందవరం మండలంలోని ముగతి గ్రామంలో 'జయహో బీసీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిట్టింగ్ ఎంపీ డాక్టర్ సంజీవ కుమార్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి జయనాగేశ్వర రెడ్డి, ఎంపీ అభ్యర్థి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ చట్ట సభల్లో 35 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లలో 24 శాతానికి తీసుకువచ్చి రాజకీయంగా అణగదొక్కిందని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం బీసీల కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రవేశపెట్టిందన్నారు. బీసీ డిక్లరేషన్ బీసీలకు అస్త్రంలా పని చేస్తుందన్నారు. జగన్ అరాచక ప్రభుత్వం 300 మంది బీసీలను పొట్టన పెట్టుకుందని మండిపడ్డారు. బీసీల అభివృద్ధికి పాటు పడేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే బీసీలకు రక్షణతో పాటు, బీసీ కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలను అందజేస్తామన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్‌లో బీసీల సమస్యలపై పోరాడతానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముగతి ఈరన్నగౌడు, మాధవరావుదేశాయి, నారాయణరెడ్డి, కాశీంవలీ, ధర్మాపురం గోపాల్, మాజీ సర్పంచ్ బాలరాజు, భార్గవ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కానుకలను లెక్కిస్తున్న సిబ్బంది

మల్లన్న హుండీ ఆదాయం
రూ.3.87 కోట్లు

శ్రీశైలం, ఏప్రిల్ 12: శ్రీశైల మహాక్షేత్రంలో మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు భక్తులు సమర్పించిన కానుకలను శుక్రవారం లెక్కించారు. లెక్కింపులో ఆలయ హుండీల ద్వారా రూ. 3,87,52,761 నగదు రూపంలో రాబడిగా లభించింది. ఆలయ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 15 రోజులలో సమర్పించారు. నగదుతో పాటు 44 యూఎస్ఏ డాలర్లు, 30 సౌదీ అరేబియా రియాల్స్, 20 కెనడా డాలర్లు, 101 ఖతార్ రియాల్ మొదలైన విదేశీ కరెన్సీ ఈ హుండీ లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా, సీసీ కెమెరాలు, అధికారుల పర్యవేక్షణలో ఈ హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ హుండీ లెక్కింపులో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, అన్ని విభాగాల అధిపతులు, పర్యవేక్షకులు, శివసేవకులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు
ఎస్పీ జి. కృష్ణకాంత్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జి.కృష్ణకాంత్

ఓర్వకల్లు, ఏప్రిల్ 12: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛాయుతంగా పాల్గొనేలా చేయడమే పోలీసుల లక్ష్యమని ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలకొలను, నన్నూరు గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన గుర్తించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యల తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసరెడ్డి, కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఓర్వకల్లు ఎస్ఐ రాజారెడ్డి, ఎన్నికల అధికారి మురళి, ఈవోఆర్డీ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మనెబోతును వేటాడిన కేసులో నిందితుడు అరెస్టు

ఆత్మకూరు, ఏప్రిల్ 12: ఆత్మకూరు టైగర్ ప్రాజెక్ట్ పరిధిలోని బైర్లూటి రేంజ్ నల్లకాల్వ బీట్ అటవీ ప్రాంతంలో మనెబోతు(నీల్గాయ్)ని వేటాడిన కేసులో ఈశ్వరయ్య అనే నిందితుడిని అరెస్టు చేసినట్లు రేంజ్ అధికారి సుభాష్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నిందితుడిని మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు. ఆత్మకూరు మండలంలోని ముష్టేపల్లికి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య, కృష్ణనాయక్, ఎస్. మధు, టి.హనుమంతు అనే వ్యక్తులు వెలుగోడు రిజర్వు ఫారెస్ట్ పరిధిలో ఉచ్చులు వేసి మనెబోతును చంపి, ముష్టేపల్లి చెరువులో దాని చర్మాన్ని, మాంసాన్ని వేరు చేసినట్లు తెలిసింది. బైర్లూటి రేంజ్ సిబ్బందితో పాటు యాంటి పోచింగ్ స్క్వాడ్ బృందంతో దాడులు చేసి, ఈశ్వరయ్యను అదుపులోకి తీసుకున్నామని, మిగిలిన ముగ్గురు పరారయ్యారని వివరించారు. వారి వద్ద నుంచి మనుబోతు కళేబరంతో పాటు ఉచ్చులను, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడి మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు తెలిపారు.

నాటుసారా విక్రేతలపై చర్యలు తీసుకోవాలి
- అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్



తనిఖీ చేస్తున్న అనంతపురం డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్

డోన్(రూరల్), ఏప్రిల్ 12: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నాటుసారా తయారీదారులపై నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ అన్నారు. శుక్రవారం డోన్ సెబ్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. అనంతరం డోన్ సెబ్ అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశమై మాట్లాడారు. డోన్ సెబ్ పరిధిలో అక్రమ మద్యం నిల్వలను గుర్తించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా పెంచాలన్నారు. అవసరమైతే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. నేరప్రవృత్తి మానుకోని వ్యక్తులపై పీడీ యాక్టు ఉపయోగించాలన్నారు. ఈ సమావేశంలో డోన్ సెబ్ సీఐ జయనాథరెడ్డి, సెబ్ ఎస్ఐ సోమశేఖర్ రావు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కోడుమూరు (రూరల్), ఏప్రిల్ 12: మండలంలోని మెరుగుదొడ్డి గ్రామంలో విద్యుదాఘాతంతో బెస్త మద్దిలేటి (36) చెందాడు. సీ బెళగల్ మండలంలోని బురాన్‌దొడ్డి గ్రామానికి చెందిన మద్దిలేటి సప్లయర్స్ సామగ్రి, టెంట్లు బాడుగకు ఇస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గురువారం రాత్రి మెరుగుదొడ్డి గ్రామంలో ఓ వివాహ కార్యక్రమానికి టెంట్లు ఏర్పాటు చేయడానికి ఆలయాన్ని అనుకుని ఉన్న రేకుల షెడ్డు ఎక్కి తాడు కట్టబోయాడు. ఇటీవల పండుగ సందర్భంగా గుడికి ఏర్పాటు చేసిన విద్యుద్దీపాల వైరు తగిలి మద్దిలేటి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శుక్రవారం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్యా పిల్లలు దుఃఖసాగరంలో మునిగిపోయారు. మృతుడికి భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ బాలనరసింహులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడు మృతి కేసు నమోదు

దేవనకొండ ఏప్రిల్ 12 : సంచారం జీవనం గడుపుతున్న పందికుంట పెద్ద రంగస్వామి (50) అనే వృద్ధుడు గురువారం మండలంలోని లక్కందిన్నె గ్రామంలో జరిగిన దేవరకు వచ్చిరాత్రి మృతి చెందిన్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. లక్కందిన్నెలో గ్రామంలోని పీర్లచావీడి వద్ద రంగస్వామి విగతజీవిగా పడివుండటం గ్రామస్థులు గుర్తించి కుటుంబసభ్యులకు తెలిపారు. మృతుడు రంగస్వామిది అనంతపురం జిల్లా గుత్తి మండలం పూలకుంట గ్రామంగా పోలీసు గుర్తించారు. మృతుడి అక్క దుర్గమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవ పరీక్షకు పంపినట్లు సీఐ తెలిపారు.

పంది దాడిలో బాలికకు గాయాలు

కోసిగి, ఏప్రిల్ 12: కోసిగిలోని 9వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో రమేష్, సరోజ దంపతుల కుమార్తె ఉషశ్రీపై పంది దాడి చేసి గాయపరిచింది. ఒకటో తరగతి విద్యార్థిని ఉషశ్రీ కాళ్లు, చేతులకు కొరికి గాయాలు చేసింది. అక్కడే ఉన్న వారు బాలిక అరుపులు విని పంది నుంచి రక్షించారు. గ్రామంలో పందుల బెడద ఎక్కువగా ఉందని, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన చెందారు. పందులు ఇళ్లముందే తిరుగుతూ లోపలికి వస్తున్నాయని వాపోయారు. ఉషశ్రీని ఆసుపత్రికి తరలించాక పోలీస్‌స్టేషన్‌లో పందుల యజమానులపై బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో ఆదోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

బుగ్గన అరాచకాలపై కేసులు ఉండవా...?

- రంజాన్ శుభాకాంక్షలు తెలపడం నేరమా?
- పోలీసు అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులపై కోట్ల ఫైర్

డోన్, ఏప్రిల్ 12 : ఈ ఎన్నికల సందర్భంగా మంత్రి బుగ్గన చేస్తున్న అరాచకాలు పోలీసు అధికారులకు ఎందుకు కేసులు పట్టడం లేదని టీడీపీ కూటమి డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలపడం నేరమైనట్లు తన మీద కేసులు పెడతారా? అని పోలీసులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులపై ఆయన మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ తాను ఎన్నికల కోడ్‌ను గౌరవించి ఎక్కడా ఉల్లంఘించడం లేదన్నారు. టీడీపీ జెండాలు లేకుండానే రంజాన్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపితే.. తనతోపాటు పార్టీ నాయకులు, ముస్లిం నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేయడం చాలా దారుణమన్నారు. రంజాన్ వేడుకల్లోనూ పోలీసు అధికారులు కేసులు నమోదు చేసి ముస్లింలను అవమానించారన్నారు. ఇఫ్తార్ విందులో మంత్రి బుగ్గన ముస్లింలకు వైసీపీ కండువాలు కప్పినా పోలీసులకు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కనిపించలేదా? అని ప్రశ్నించారు. బుగ్గన మున్సిపాలిటీ పార్కులో ప్రెస్‌మీట్ పెట్టి ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా దేనికి పట్టించుకోలేదని నిలదీశారు. బుగ్గన తిరిగే వాహనానికి ఎస్కార్ట్ ఎలా ఇస్తారో పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. మంత్రి బుగ్గన ఇష్టారాజ్యంగా కోట్ల రూపాయలు వెదజల్లుతున్నా పోలీసులు, అధికారులు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మంత్రి బుగ్గనకు ఒక చట్టం, తనకు ఒక చట్టమా అని ప్రశ్నించారు. డోన్‌లో ప్రజాస్వామ్యాన్ని మంత్రి బుగ్గన ఖూనీ చేస్తున్నా పట్టించుకోని పోలీసులు తమపై కేసులు పెట్టడానికి పని చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రి వేళలో మంత్రి బుగ్గన డబ్బు ప్యాకేజీలతో తమ పార్టీ నాయకులను బెదిరిస్తున్నారని, దీని మీద అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని బుగ్గనకు వత్తాసు పలుకుతున్న అధికారులను వదిలిపెట్టమని కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ టీఈ కేశవయ్యగౌడు, మాజీ ఎంపీపీ శేషఫణి గౌడు, జిల్లా అధికార ప్రతినిధి విజయభట్టు, ఓబులాపురం శేషిరెడ్డి, మర్రి రమణ, నల్లమేకలపల్లి భాస్కర్ రెడ్డి, చిట్యాల మద్దయ్య గౌడు, అన్వర్‌బాషా, ఎస్ఎండీ రఫీ, దౌల, ఖాజా, భూమా నాగన్న, జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



డోన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

సురక్షిత మాతృత్వ అభియాన్‌ను వినియోగించుకోండి

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 12: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రవీణ్ కుమార్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ గర్భిణులు అన్నిరకాల రక్తపరీక్షలు, స్కానింగ్ ఉచితంగా నిర్వహిస్తారని, వీటిని వినియోగించుకోవాలన్నారు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా జీవించాలంటే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ప్రతి నెలా 9వ తేదీన అన్ని రకాల పరిక్షలు నిర్వహిస్తారన్నారు. ఐరన్ మాత్రలు, సిరప్‌లతోపాటు వారు తీసుకోవాల్సిన ఆహార నియమాలను తెలియజేశారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి క్రమం తప్పకుండా ఆరోగ్య కార్యకర్తలు నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఆయన వెంట స్థానిక వైద్యులు డా.మైత్రేయి, డా. బాలజీలు ఉన్నారు. అంతకుముందు ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్లు గ్రామంలో హెల్త్‌సెంటర్‌ను ఆయన సందర్శించారు.

ప్రతి పేదకు ఉచిత వైద్య అందాలి

గోనెగండ్ల: ప్రతి పేదకు ఉచిత వైద్యంఅందించడం మన బాధ్యత అని డీఎం అండ్ హెచ్‌వో ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరం వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులను పరిశీలించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు.

విద్యార్థిని చితకబాదిన పీఈటీ

నందవరం, ఏప్రిల్ 12: నందవరంలోని జడ్పీ హైస్కూల్‌లో పని చేస్తున్న పీఈటీ హనీఫ్ 8వ తరగతి చదువుతున్న నల్ల బోతుల వీరేంద్రను కర్రతో చితకబాదాడు. తల్లిదండ్రుల తెలిపిన మేరకు వివరాలు ఇలా... వీరేంద్ర కటింగ్ చేయించుకోలేదని ఉపాధ్యాయుడు కర్రతో తీవ్రంగా కొట్టి గాయపరిచాడు. దీంతో తల్లిదండ్రులు వీరేంద్రను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరేంద్ర హాస్టల్‌లో ఉండడంతో కటింగ్ చేయించుకునేందుకు వీలు కాలేదని తల్లిదండ్రులు తెలిపారు. పీఈటీపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆలూరు, ఏప్రిల్ 12: ఆస్పరి మండలం తురువగల్లు గ్రామంలో లిక్కర్ డంప్‌ని పోలీసులు గుర్తించారు. నరసన్న అనే వ్యక్తి ఇంట్లో సోదాలు నిర్వహించి 12 బాక్సుల కర్ణాటక మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ సోమశేఖర్ శుక్రవారం తెలిపారు. 104 లీటర్లు ఉన్న ఈ మద్యం విలువ రూ.73 వేలు ఉంటుందన్నారు. మద్యాన్ని కెమికల్ పరీక్షల కోసం శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించామన్నారు. కేసు నమోదు చేసి నిందితుడు నరసన్నను రిమాండ్‌కి తరలించామన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ చేసినా, రవాణా చేసినా సెల్ 8919258677కి ఫోన్ చేసి సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

హొళగుంద మండలంలో...

హొళగుంద, ఏప్రిల్ 12: కర్ణాటక మద్యం పట్టుకున్న పోలీసులు శుక్రవారం ముగ్గురిని అరెస్టు చేశారు. మండల పరిధిలోని సులువాయి గ్రామనికి చెందిన శేషప్ప, భీముడు, ఆస్పరి మండలం యాటకల్లుకు చెందిన రామాంజినేయులు 30 కర్ణాటక మద్యం బాక్సులను తరలిస్తున్నారు. హొళగుంద మండలం హొన్నూరు క్యాంపు వద్ద దాడి చేసి స్వాధీనం చేసుకున్నట్లు ఆస్పరి సీఐ హనుమంతప్ప, హొళగుంద ఎస్ఐ పెద్దయ్య నాయుడు తెలిపారు. నిందితులు హొన్నూరు క్యాంపు వద్ద పొలాల్లో 20 బాక్స్‌ల కర్ణాటక మద్యం బాక్సులు నిల్వ ఉంచి, ద్విచక్ర వాహనంపై తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి మద్యం బాక్సులు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆ ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరితోపాటు ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు పెద్దన్న, వెంకటేష్, అనిల్, వెంకటేశ్వర్లు, చంద్ర పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దులో మద్యం సీజ్



పట్టుబడిన కర్ణాటక మద్యం చూపుతున్న సెబ్ పోలీసులు

కోసిగి, ఏప్రిల్ 12: రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న కోసిగిలోని మూగలదొడ్డి క్రాస్ రోడ్డు వద్ద ముగ్గురు వ్యక్తుల నుంచి 24 కర్నాటక అక్రమ మద్యం బాక్సులను 2,304 డిస్పాట్ ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్ఐ రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. షేక్ నబీ రసూల్, పోతుల ముత్తన్న, దండాలం రామాం జనేయులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. అలాగే కడిదొడ్డి గ్రామంలో 5 బాక్సుల్లో 480 డిస్పాట్ ఒరిజినల్ చాయిస్ మద్యం డీలక్స్ విక్సీ ప్యాకెట్లను పట్టుకుని కడిదొడ్డికి చెందిన తోవి వినోద్‌కుమార్‌పై కేసు నమోదు చేశామన్నారు. అయితే వినోద్ కుమార్ పరారీలో ఉన్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. ఈ దాడిలో సెబ్ సిబ్బంది నాగరాజు, రాయుడు, మధు, శ్రవణ్ పాల్గొన్నారు.

60 మందికి ఆరుగురే పాస్



రియాజున్నీసా



రాజేశ్వరి



హరిప్రసాద్

మద్దికెర, ఏప్రిల్ 12: మద్దికెర ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 60 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. కేవలం ఆరుగురు మాత్రమే పాసయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు ఇంత అధ్వానమా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. శుక్రవారం ఇంటర్ బోర్డు పరీక్ష ఫలితాలను విడుదల చేయగా.. మద్దికెర ఆదర్శ పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో రియాజున్నీసా 878 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో రాణించగా.. కే. రాజేశ్వరి ఎంపీసీ 804 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే మూడో స్థానంలో 756, నాలుగో స్థానంలో 613 మార్కులను విద్యార్థులు సాధించారని ప్రిన్సిపాల్ కరణం సవిత తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి
- కేసు నమోదు..

మంత్రాలయం, ఏప్రిల్ 12: మంత్రాలయం సమీపంలో తుంగభద్ర నది ఒడ్డున వీఐపీ ఘాట్ వద్ద అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. శుక్రవారం వృద్ధుడు నదిలోకి వెళ్తుండగా.. స్పృహ తప్పి కింద పడి మృతి చెందాడు. అతనికి దాదాపు 62-65 మధ్య వయసు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. వడదెబ్బకు గురై మృతి చెందాడా.. ఇతరత్రా కారణాల వల్ల మృతి చెందాడా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని వివరాలను మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు.


కల్లూరు అర్బన్‌లో
వైసీపీకి షాక్
గౌరు సమక్షంలో టీడీపీలో చేరిన నవీన్‌కుమార్



గౌరు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకుడు

కల్లూరు, ఏప్రిల్ 12: పాణ్యం నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. కల్లూరు అర్బన్ 20వ వార్డుకు చెందిన వైసీపీ జిల్లా ఎస్సీఎస్టీ సెల్ మానిట రింగ్ కమిటీ మెంబర్ నవీన్‌కుమార్ టీడీపీలో చేరారు. శుక్రవారం నంది కొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో ఆయన టీడీపీలో చేరారు. టీడీపీ కండువా కప్పి పార్టీలోకి గౌరు వెంకటరెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమితో రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పెరుగు పురుషోత్తంరెడ్డి, ప్రభాకర్‌యాదవ్, పల్లె రఘునాథ్‌రెడ్డి, పుసులూరు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే జగన్ అసత్య ప్రచారం



కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 12: ఓటమి భయంతోనే సీఎం జగన్మోహన్‌రెడ్డి అసత్య ప్రచారానికి తెరలేపారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ, బీజేపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని జగన్‌కు అర్థమయిందని, అందుకే అసత్యప్రచారం చేసేందుకు పూనుకుంటున్నారని మండి పడ్డారు. వైసీపీ అధినేత జగన్ పార్టీ, నాయకులు అందరూ ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు సోషల్ మీడియా ఉపయోగిస్తున్నారన్నారు. ఇంటలిజెన్స్ పేరిట రాష్ట్రంలో వైసీపీ 120 సీట్లతో అధికారంలోకి వస్తుందని టీడీపీ, బీజేపి, జనసేన కూటమి 50 సీట్లు వస్తాయనే తప్పుడు ప్రచారం ఈనాడు పేపర్లో వచ్చినట్లు వాట్సప్ గ్రూప్‌ల ద్వారా ప్రసారం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇంటలిజెన్స్ కంటే కూడా ఈనాడు పేపర్లో వచ్చే సమాచారంపై నమ్మకం ఉన్నందుకు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు. జగన్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజలు నమ్మరని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే చంద్రబాబుకు ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

జైన్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం
- కాలిపోయిన డ్రిప్పు, పైపులు
- రూ. కోటిన్నర వరకు ఆస్తి నష్టం



తంగడంచలోని జైన్‌పరిశ్రమలో మంటలతో కాలిపోతున్న గోదాములు

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 12: తంగడంచ లోని జైన్ ఇరిగేషన్ పరిశ్రమలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. జైన్ పరిశ్రమ పక్క పొలాల్లో ఉన్న రైతులు పొలంలో ఉన్న చెత్తను అంటించగా ఆది గాలికి జైన్ పరిశ్రమలోకి ఎగిరిపడి అక్కడ ఉన్న పొలాల్లో గడ్డి అంటుకుని గోదాముల్లో అగ్ని ప్రమాదం జరిగిందని జైన్ ఇరిగేషన్ అధికారులు తెలిపారు. అక్కడున్న కూలీలు, సిబ్బంది సమాచారం ఇవ్వడంతో మూడు అగ్ని మాపకయంత్రాలతో సిబ్బంది వచ్చి సాయంత్రం వరకు మంటలను అదుపు చేశారు. అప్పటికే పరిశ్రమలో ఉన్న అగ్రి పంప్‌సెట్, పాలిఫాం, పీవీసీ పైపులు, ఎలక్ట్రికల్ ప్యానెల్, గ్రీన్‌హౌస్ మెటీరియల్, స్పింక్లర్లు, డ్రిప్పుపైపులు, విద్యుత్తు సరఫరా వైరు ఇతర పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. గోదాముల్లో డీజల్, పెట్రోల్ ఉండటంతో మంటలు మరింత ఎగిసిపడ్డాయి. దీంతో దాదాపు రూ. కోటిన్నర వరకు ఆస్తి నష్టం జరిగినట్లు జైన్ ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మంటలను ఆర్పడానికి అగ్నిమాపక రీజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, జిల్లా అధికారి జయన్న, ఆత్మకూరు అగ్నిమాపక యంత్రం అధికారులు పాల్గొన్నారు.

జీడీపీలో పర్యాటకుల సందడి



గాజులదిన్నె ప్రాజెక్టులో పర్యాటకులు

గోనెగండ్ల, ఏప్రిల్ 12: రంజాన్ పండగను పురష్కరించుకొని శుక్రవారం ముస్లిం మహిళలు, పిల్లలు, యువకులు పెద్దఎత్తున గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద సందడి చేశారు. ఎమ్మిగనూరు, కోడుమూరు, దేవనకొండ, గోనెగండ్ల తదితర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున పర్యటనకు తమ సొంత వాహనాల్లో తరలి వచ్చారు. పండుగ సందర్భంగా చేసిన వంటకాలను తీసుకుచ్చి ప్రాజెక్ట్‌లో బంధువులు, స్నేహితులతో కలిసి చెట్ల కింద విడిది ఏర్పాటు చేసుకొని భోజనం చేశారు. ప్రాజెక్టు నీటిలో కొంత సేపు జలకాలాడారు. సాయంత్రం తమ సొంత గ్రామాలకు బయలుదేరారు. దీంతో ఉదయం నుంచి ప్రాజెక్టు ప్రాంతం సందడిగా మారిపోయింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

శిరివెళ్ల, ఏప్రిల్ 12 : శిరివెళ్ల మండలం గుంప్రమాన్‌దిన్నె గ్రామానికి చెందిన చిన్న నాగన్న కుమారుడు ప్రవీణ్ కుమార్(24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన గురువారం రాత్రి జరిగింది. ప్రవీణ్‌కుమార్ నంద్యాలలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో పని చేస్తున్నాడు. రోజూలాగే పని పూర్తి చేసుకుని బైక్‌పై గ్రామానికి వస్తుండగా కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిపై యర్రగుంట్ల వద్ద ఉన్న మలుపు వద్ద నంద్యాల వైపు వెళ్తున్న కారు బైక్‌ను అతివేగంగా ఢీకొట్టింది. దీంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఒక్కగానొక్క కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. మృతుడి తండ్రి చిన్న నాగన్న ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ మోహన్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

దొంగతనం కేసులో బాలుడి అరెస్టు

పత్తికొండ, ఏప్రిల్ 12 : పత్తికొండ పట్టణంలో దొంగతనాలకు పాల్పడిన బాలుడిని అరెస్ట్ చేశామని ఎస్ఐ గోపాల్ తెలిపారు. డోన్‌కు చెందిన బాలుడిని నిందితుడిగా గుర్తించి అరెస్టు చేసి కర్నూలు చిన్నపిల్లల హోంకు తరలించామని చెప్పారు. దొంగతనంలోనే కాకుండా డోన్‌లో గంజాయి, గుత్తి, పామిడిలలో దొంగతనం కేసులలో ఈ బాలుడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడని తెలిపారు.

చిన్నారులకు మెరుగైన వైద్యం


చిన్నారిని పరామర్శిస్తున్న డీఎంహెచ్‌వో

కర్నూలు(హాస్పిటల్), ఏప్రిల్ 12: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యుత్ ప్రమాద బాధిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని డీఎంహెచ్‌వో డా.వై.ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం చికిత్స పొందుతున్న చిన్నారులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఉగాది ఉత్సవాల్లో భాగంగా గురువారం కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి దగ్గర ప్రభోత్సవం సందర్భంగా విద్యుత్ ప్రమాదం జరిగింది. 13 మంది పిల్లలు గాయపడ్డారన్నారు. వీరికి చిన్న పిల్లల వార్డు, కాలిన రోగుల వార్డుల్లో చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం పిల్లలందరూ కోలుకుంటున్నారని, తల్లిదండ్రులు భయపడాల్సిన అవసరం లేదన్నారు.

నేడు కూటమి న్యాయవాదుల సదస్సు

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 12: టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి న్యాయవాదుల సదస్సు శనివారం నిర్వహిస్తున్నామని టీడీపీ లీగల్ సెల్ లీగల్ సెల్ అధ్యక్షుడు కేఈ జగదీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ నుంచి పోలింగ్, కౌంటింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివ రించేందుకు న్యాయవాదులకు ఒక రోజు సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈసదస్సుకు కర్నూలు పార్లమెంట్ అభ్యర్థితో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు, ఎన్‌డీఏ కూటమి అభ్యర్థుల తరపున పని చేస్తున్న న్యాయవాదులు హాజరుకావాలని కోరారు.

రాములమ్మకు బైరెడ్డి నివాళి

ఓర్వకల్లు, ఏప్రిల్ 12: ఓర్వకల్లు గ్రామానికి చెందిన దివంగత మాజీ ఎంపీపీ బైరాపురం రామిరెడ్డి సతీమణి రాములమ్మ (70) గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం ఈ విషయం తెలు సుకున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, పారిశ్రామికవేత్త యాగంటి రెడ్డి మండలంలోని టీడీపీ, వైసీపీ నాయకులు తరలివచ్చి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గత టీడీపీ హయంలో మాజీ ఎంపీపీ రామిరెడ్డి, ఆయన కుమారుడు శ్రీనివాసరెడ్డి గ్రామానికి ఎంతో అభివృద్ధి చేశారని బైరెడ్డి గుర్తు చేశారు. శుక్రవారం అంత్యక్రియలు ఘనంగా జరిపారు. కుటుంబసభ్యులు, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

టీడీపీ విజయం తథ్యం

గూడూరు, ఏప్రిల్ 12: టీడీపీ విజయం తథ్యమని నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ కురుకుంద రామాంజనేయులు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజేంద్ర గోపాల్‌నాయుడు అన్నారు. ఆదివారం గూడూరులోని అయా కాలనీల్లో టీడీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటి కింద సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకుడు మన్నన్ బాషా, బీసీ సెల్ నాయకుడు నాగప్ప యాదవ్, గౌండ కుమార్, విజయ్ కుమార్, నరసింహులు విష్ణు సేన అభిమానులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లో ప్రత్యేక కౌంటరు

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 12: నగర పాలక సంస్థ కార్యాలయంలో పన్ను వసూళ్ల చేసేందుకు సెలవు రోజులు శని, ఆది వారాల్లో ప్రత్యేక కౌంటరు అందుబాటులో ఉంటాయని మేనేజర్ చిన్న రాముడు తెలిపారు. శుక్రవారం పన్ను వసూలు చేసే కౌంటర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపు 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను ఏక మొత్తంలో చెల్లించిన వారికి 5 శాతం రాయితీ ఉంటుందని, పన్ను చెల్లింపుదారులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కళాకారులను ప్రోత్సహించాలి

కర్నూలు(కల్చరల్), ఏప్రిల్ 12: ఔత్సాహిక కళాకారులను, సాహితీవేత్తలను ప్రజా నాట్య మండలి ప్రోత్సహించాలని టీజీవీ కళా క్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య అన్నారు. శుక్రవారం నగరంలో కొత్త బస్టాండు సమీపంలోని కేకే భవన్ ప్రాంగణంలో నిర్మించిన షఫ్దర్ హష్మి, డాక్టర్ గరికపాటి రాజారావు స్మారక ప్రజా నాట్య మండలి జిల్లా కార్యాలయాన్ని రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య ప్రారంభించారు. మరో అతిథి మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పత్తి ఓబులయ్య మాట్లాడుతూ నూతన కార్యాలయం కళాకారులకు అందు బాటులో ఉండాలని అన్నారు. జి. పుల్లయ్య మాట్లాడుతూ ప్రజా నాట్య మండలి సమాజంలో ఒక చైతన్య స్ఫూర్తిని ఇస్తోందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ మాట్లాడుతూ కళాకారులకు ఒక కార్యాలయం ఉండటం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్, సాజిద్ హుస్సేన్, పీఎస్ రాధాకృష్ణ, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కోఆర్డినేటర్ జేఎన్ శేషయ్య పాల్గొన్నారు.

బీసీల ద్రోహి జగన్

ఓర్వకల్లు, ఏప్రిల్ 12: బీసీల ద్రోహి వైఎస్ జగన్‌రెడ్డి అని టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నన్నూరు గ్రామంలో జయహో బీసీ సభను నిర్వహించారు. ఈ సభకు మండలంలోని బీసీ నాయకులు, కార్య కర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది ఒక్క తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. వైసీపీలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లను, డైరెక్టర్లను నియమించారని, కానీ వాటికి ఒక్క రూపా యి కూడా కేటాయించలేదని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు 50ఏళ్లకే రూ.4వేలు పింఛన్, అలాగే ప్రత్యేక చట్టం తీసుకువస్తా మన్నారు. టీడీపీ అధికా రంలోకి రాగానే వలంటీర్లకు నెలకు రూ.10వేలు అంది స్తామన్నారు. కార్య క్రమంలో గంగాధర్ రెడ్డి, గిడ్డయ్య, రామాంజనేయులు, బాలమద్ది, బాషా, రంగస్వామి, విజయుడు, ఖాజామియ, బుగ్గ రాముడు, అయ్యస్వామి, శ్రీరాములు, లొద్దిపల్లి, బైరాపురం, ఉయ్యాలవాడ, మీదివేముల గ్రామాల నుంచి బీసీలు తరలివచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరు, ఏప్రిల్ 12: విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా నగరంలో నేడు కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కర్నూలు ఆపరేషన్ డివిజన్ ఈఈ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. రెండో శనివారం ఉదయం 6 నుంచి 11 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈలు రాజేంద్రబాబు, రాజమోహన్‌రెడ్డి, సుబ్బన్న స్పష్టం చేశారు. సి.క్యాంప్, ఓల్డ్‌టౌన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్ సెక్షన్, అలాగే సంతోష్‌నగర్, బళ్లారిరోడ్, పవర్‌హౌస్, సెంట్రల్ సెక్షన్ లోని అయా ప్రాంతాలు కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సూచించారు. ప్రజలు విద్యుత్‌శాఖ అధికా రులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 12: కర్నూలు నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని మౌర్యా ఇన్‌లోని తన కార్యాలయానికి వచ్చిన కర్నూలు నగర దేవాలయాల భజన బృందాల సభ్యులతో టీజీ భరత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ప్రజా సేవ చేసేందుకు తాము రాజకీయాల్లో ఉన్నామన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్ని రంగాలు ఎంతో నష్టపోయాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మళ్లీ రాష్ట్రం అభివృద్ధి ముందుకు వెళుతుందన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చి కర్నూలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. కార్పొరేటర్ పరమేష్, ఆలయాల భజన బృందాల సభ్యులు బసవరాజు, నాగార్జున, రామలింగయ్య, అడ్వకేట్ నాగా ర్జున, వెంకటేశ్వర్లు, గిడ్డయ్య, భాస్కర్, పెంచలయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కర్నూలును అభివృద్ధి చేస్తా: కర్నూలు నగర అభివృద్ధికి కృషి చేస్తానని కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. గురువారం సాయంత్రం నగరంలోని 15వ వార్డు బుధవారపేటలో టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక పింఛన్ రూ.4వేలు అందజేస్తామన్నారు.

● సమస్యలు మొరపెట్టుకున్న ప్రజలు: బుధవారపేటలో ప్రజలు టీజీ భరత్‌కు సమస్యలు మొరపెట్టుకున్నారు. కాలువలు, రోడ్లు వీధిలైట్లు, విద్యుత్ స్తంభాలు, తాగునీరు సమస్యలను పరిష్కరించాలని కోరారు.


చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న టీజీ భరత్


ప్రజలతో మాట్లాడుతున్న టీజీ భరత్

అర్హులైనప్పటికీ పింఛన్లు అందడం లేదని వృద్ధులు వాపోయారు. టీజీ భరత్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అర్హులకు న్యాయం జరగడంలేదన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పామన్న, అబ్బాస్, రామాంజనేయులు, కార్పొరేటర్ పరమేష్, టీడీపీ నాయకులు పోతురాజు రవి, జేమ్స్, లవకుమార్, నారాయణ, రామకృష్ణ, తిక్కన్న, సూర్యకాంతమ్మ, మహిళా నాయకురాళ్లు ముంతాజ్, రాజ్యలక్ష్మి, బూత్ ఇన్‌చార్జిలు ధ్రువ, చంద్రశేఖర్, వెంకటేష్, సాగర్, వినయ్, విల్సన్, యశ్వంత్, భార్గవ్, రంజిత్, నాగేంద్ర, రఘు, విక్రమ్, అజయ్, సతీష్, వంశీ, హరి, గిరి, చిన్ని, శివ, వినయ్, జనసేన నాయకులు పవన్, రామ్ ప్రకాష్ పాల్గొన్నారు

చలివేంద్రం ప్రారంభించిన టీజీ భరత్

కర్నూలు(కల్చరల్): రోటరీ క్లబ్ గ్రేటర్ కర్నూలు, ఇన్నవర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని కొత్త అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీజీ భరత్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో 17వ వార్డు కార్పొరేటర్ పద్మలత, రోటరీ క్లబ్ జిల్లా అధికారి విజయకుమార్, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు శారదాదేవి, కార్యదర్శి అనిల్‌కుమార్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన మునగాల వైసీపీ నాయకులు

కర్నూలు(రూరల్), ఏప్రిల్ 12: గూడూరు మండలం మునగాల గ్రామానికి చెందిన దళితులు వైసీపీ వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మునగాల గ్రామానికి చెందిన రాముడు, తిక్కయ్య, దేవసహాయం ఆధ్వర్యంలో వంద కుటుంబాలు శుక్రవారం కర్నూలులో టీడీపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి సమక్షంలో పార్టీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో నాగరాజు, విజయ్, బజారి, కోటి, కరుణాకర్, ఆంజనేయులు, అశోక్, విజయ్, సుందర్, రాజ్, ఎల్లప్ప, ఆదాం, రాజు, ప్రదీప్, కళ్యాణ్, రాముడు, ధనరాజ్, కివాన్, యేసేపు ఉన్నారు.

● కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో దళితులు, మైనార్టీలు, యాదవులు, ఇతర సామాజిక వర్గం మొత్తం టీడీపీకి మద్దతు తెలిపాయి. కర్నూలులో విష్ణువర్ధన్‌రెడ్డి, బొగ్గుల దస్తగిరిని కలిసి పూల మాలతో సత్కరించారు. టీడీపీకి మద్దతు తెలిపిన వారిలో ప్యాలకుర్తికి చెందిన డీలర్ తులసీరెడ్డి, హరి కృష్ణ, మల్లికార్జున, సీతారాముడు, రాఘవేంద్ర యాదవ్, తిప్పన్న, రాజేష్‌కుమార్, సుధాకర్, హలీమ్‌బాషా, చిన్న వెంకటస్వామి, శీలన్న, సునీల్, ఎంపీటీసీ వీరన్న, మాజీ ఎంపీటీసీ రంగన్న, వెంక టేశ్వర్లు, బడె రఫీ, విజయ్, షబ్బీర్, శ్యామ్, వలి ఉన్నారు.


టీడీపీలో చేరిన వారితో విష్ణువర్ధన్‌రెడ్డి

● కర్నూలు రూరల్ మండలం ఆర్.కొంతలపాడు గ్రామంలోని ఎస్సీ, బీసీల ప్రజలు టీడీపీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో ఆర్.నాగరాజు, మాధన్న, చిన్నరాముడు, జామంతు, ఆదాం, రవికుమార్, నాగరాజు, ఎర్రన్న, రవిప్రసాద్, రాముడు, ఆర్.రాజు, నడిపి మద్దిలేటి, రవిప్రకాష్, మహేష్, చిన్న చింతలయ్య ఉన్నారు.

మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పూర్తి చేయరా?

పీపీఎస్ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇరిగినేని పుల్లారెడ్డి


నీటిశుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న పీపీఎస్ఎస్ సభ్యులు

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 12: నగరంలోని జమ్మిచెట్టు ప్రాంతంలో నిర్మిస్తున్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇరిగినేని పుల్లారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం హంద్రీనది ఒడ్డున నత్తనడకన సాగుతున్న నీటిశుద్ధి కేంద్రం పనులను సంఘం ప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ నీటిశుద్ధి కేంద్రం నిర్మాణం కోసం అమృత్ పథకం కింద నాలుగేళ్ల క్రితం మంజూరైన రూ.48కోట్లు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. నగరంలోని మురుగునీరంతా నదుల్లోకి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసనతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని వర్షాకాలం ప్రారంభం కాక ముందే పనులన్నీ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభ్యులు వెంకటేశ్వర్లు, పివి.వర్మ, శశికుమార్‌రెడ్డి, రహిమాన్, సి.రాముడు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి


తిప్పాయపల్లెలో కేంద్రబలగాలతో కవాతు నిర్వహిస్తున్న సీఐ

ఓర్వకల్లు, ఏప్రిల్ 12: ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని తిప్పాయపల్లె, బ్రాహ్మనపల్లె, శకునాల, కాల్వ గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్ఐ రాజారెడ్డి, బారిగా పోలీసులు పాల్గొన్నారు.

ఓటు విలువ తెలుసుకోవాలి

కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 12: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విలువ తెలుసుకోవాలని సోషల్ డెవపలప్‌మెంట్ స్పెషలిస్టు పెంచలయ్య పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలు 2024 పురస్కరించుకుని జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ జి.సృజన, కర్నూలు అసెంబ్లీ ఆర్వో భార్గవతేజ ఆదేశాల మేరకు శుక్రవారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం నిర్వహిం చారు. పాతకంట్రోల్ రూము నుంచి కిడ్స్ వరల్డ్, ఉస్మానియాల కళాశాల, వడ్డేగేరి, ఖడక్‌పురా, రాధాకృష్ణ థియేటర్ మీదుగా కాంగ్రెస్ కార్యాలయం వరకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రీసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

వర్కూరులో గడ్డివామి దగ్ధం

కోడుమూరు(రూరల్), ఏప్రిల్ 12: మండలంలోని వర్కూరు గ్రామంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివామి దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాలివి.. గ్రామానికి చెందిన చిన్నవెంకన్న గారి రామక్రిష్ణ అనే రైతు ఎద్దుల కోసం 6 ట్రాక్టర్ల మేర వేరుశనగ, వరిగడ్డి, జొన్నచొప్ప కలిపి గడ్డివామి ఏర్పాటు చేసుకున్నాడు. అయితే మధ్యాహ్నం గడ్డివామి నుంచి పొగలు వచ్చి మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు కోడుమూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు. ప్రమాదంలో గడ్డివామి పూర్తిగా కాలిపోవడంతో సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

ఇంటర్‌లో కేవీఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

కోడుమూరు, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో స్థానిక కేవీఆర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో కేవీఆర్ కళాశాలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం ఎం.రవితేజ అనే విద్యార్థి ఎంపీసీ 454 మార్కులు సాధిం చారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని ప్రియాంక 424 మార్కులు, రెండో సంవత్సరం సీఈసీ విద్యార్థిని అఫ్రిన్ 924 మార్కులు, ఎంపీసీలో కె.పర్వీన్ 915 మార్కులు, బైపీసీలో మధు అనే విద్యార్థి 865 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యజమాన్యం గోట్ల శేఖర్, రవిబాబు అభినందించారు.

ఒకేషనల్ కళాశాల విద్యార్థులు..

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో స్థానిక బీ.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ శుక్రవారం తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకుల సమష్టి కృషితో మంచి ఫలితాలు సాధించారన్నారు.

జూనియర్ కళాశాలలో 57.69 శాతం ఉత్తీర్ణత


విద్యార్థిని షమీన

కోడుమూరు(రూరల్), ఏప్రిల్ 12: కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాల్లో 57.69 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరంలో 69 మందికి గాను 35 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలాగే సెకండ్ ఇయర్‌లో 35 మందికి 19 మంది ఉత్తీర్ణత సాధిం చినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో షమీన 435 మార్కులు, బైపీసీ నుంచి లలిత 392 మార్కులతో ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇంటర్‌లో తగ్గిన ఉత్తీర్ణత

సి.బెళగల్, ఏప్రిల్ 12: మండల కేంద్రంలో ఏపీ మోడల్ స్కూల్, గురుకుల కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణ శాతం తగ్గిందని ప్రిన్సిపాల్ బలరాముడు తెలిపారు. గురుకుల పాఠశాలలో రంగన్న ఎంపీసీ 941, శివరాజు బైపీసీ 955 సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

విష్ణును కలిసిన టీడీపీ ముస్లిం నాయకులు

గూడూరు, ఏప్రిల్ 12: జిల్లా టీడీపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు పార్టీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరిని గూడూరు టీడీపీ ముస్లిం నాయకులు కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం గూడూరు పట్టణానికి చెందిన టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ మన్నన్ బాషా, కౌన్సిలర్ కోడుమూరు షాషావలి, చికెన్ వహీద్, రహిమాన్, రవూఫ్, వలి, ఇబ్రహీం, కూరగాయల చాంద్ బాషా కర్నూలు తరలివెళ్లి విష్ణువర్ధన్ రెడ్డి, దస్తగిరిని కలిసి పూలమాలతో అభినందించారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి

సి.బెళగల్, ఏప్రిల్ 12: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకుడు శంకర్‌బాబురెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపురం గ్రామములో శుక్రవారం బాబు ష్యూరిటీ, సూపర్ సిక్స్‌పథకాలపై అవగాహన కల్పించారు. జడ్పీటీసీ గిరిజోన్, మాజీ సర్పంచ్ ఆనందరావు, మహేష్ , సురేష్, ప్రసాద్, లక్ష్మన్న, పౌలు, రవి పాల్గొన్నారు.

మద్దిలేటికి దస్తగిరి నివాళి

సి.బెళగల్, ఏప్రిల్ 12: మండలంలోని బురాన్‌దొడ్డి గ్రామానికి చెందిన బెస్త మద్దిలేటి గురువారం విద్యుదాఘాతానికి గురయ్యాడు. అతడిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి మద్దిలేటి పార్థీవదేహానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ మండల కన్వీనర్ డాక్టర్ తిమ్మప్ప, రాజు, బురాన్‌దొడ్డి వెంకటప్ప, సర్పంచ్ రామంజినేయులు, కొత్తకోట హరి ఉన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ


విద్యార్థినులను అభినందిస్తున్న డీన్స్ బాలాజి, సరళ

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ఏజీఎం మురళీకృష్ణ శుక్రవారం తెలిపారు. ఎంపీసీ సీనియర్ విభాగంలో రుసుం సుమన్ 990/1000 మార్కులు, బైపీసీలో కె.సమ్రీన్ తబస్సుమ్ 988/1000 మార్కులు, జూనియర్ ఎంపీసీలో షణ్ముక హాసిని 465/470, కె.డి.ధరహాస్ 465, జి.ప్రసాద్, 465 మార్కులు సాధించారన్నారు. జూనియర్ బైపీసీలో ఎం.ఇంతియాజ్ 434/440, జి.హిమవర్షిణి 434 సాధించారని తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కళాశాలల డీన్స్ సరళ, బాలాజి, ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థులు..


విద్యార్థులను అభినందిస్తున్న డీజీఎం గోవర్ధన్ రెడ్డి

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కర్నూలు నారాయణ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. సీనియర్ ఎంపీసీ విభాగంలో చరిత 990/1000, జి.యశస్విని 989/1000, అక్షిన్ నైరా 989/1000, జి.సమీరా 989/1000, సాయి నేహ 988/1000 మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపీసీ విభాగంలో మృదుల 985 మార్కులు, ఏ.కుందన సాయి 985, ఎం.అసీఫ తయాబ 983, డి.లాస్య నందిని 982, షేక్ ఆసియా 982, పి.శ్వేతారెడ్డి 982 మార్కులు సాధించారన్నారు. అలాగే జూనియర్ ఎంపీసీ విభాగంలో షేక్ జోహా 466/470, ఈ.ప్రసన్న 466 మార్కులు సాధించారన్నారు. జూనియర్ బైపీసీ విభాగంలో ఆర్.మహ్మద్ కైఫ్ 435/440, పి.మహ్మద్ 435, దీపిక 435, బి.అఖిల 435 మార్కులు సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో కళాశాల డీజీఎం పి.గోవర్ధన్ రెడ్డి, డీన్లు అంజనేయ రెడ్డి, విశ్వనాథరెడ్డి, నరసింహారావు, ప్రిన్సిపాల్స్ వేణు గోపాల్ రెడ్డి, జయరామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయ మోహన్, పి.సుజాత, సాంబశివారెడ్డి, సూర్యకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రవీంద్ర, శ్రీకృష్ణ జూనియర్ కళాశాలల విద్యార్థులు..


ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

కర్నూలు (ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రవీంద్ర, శ్రీకృష్ణ జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో బి.హిమ చంద్ర 985/1000 మార్కులు, కే.రాహితి మేఘన 985, సాయి యశోద 984, బైపీసీలో ఎస్.సుమయ అప్స 985, సనా సమ్రీన్ 982 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో కె.రాజేశ్వరి 463, బి.శివమనీషా 462 మార్కులు, బైపీసీ విభాగంలో అర్షియా సుల్తానా 431 మార్కులు, బి.ఉషారాణి 431 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య, చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రసాద్ రెడ్డి, కళా శాల సమన్వయకర్త సురేంద్ర రెడ్డి అభినందించారు.

ఆచార్య కళాశాల విద్యార్థులు..


విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12: ఇంటర్ పరీక్షల ఫలితాల్లో ఆచార్య కళాశాల విద్యార్థులు రాణించారు. జూనియర్ ఇంటర్ విభాగంలో నందిత 465/470 మార్కులు, బైపీసీలో ఫరీహా తాజీన్ 428/440 మార్కులు సాధిం చారు. అలాగే వీటితో పాటు 463, 462, 461, 460 మార్కులు సాదించారు. బైపీసీలో 427/440, 416 మార్కులు విద్యార్థులు సాధించారు. ఎంపీసీ సీని యర్ విభాగంలో సి.మహిత 978/1000 మార్కులు, బైపీసీ విభాగంలో షేక్ మక్కం హుశేన్ 978/1000 మార్కులు సాధించినట్లు డైరెక్టర్ డా.ఎం.ఎల్ అనంతసాయి తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించడానికి కృషిచేసిన అధ్యా పకులను, ప్రిన్సిపాల్స్‌ను ఆయన అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థిని ప్రతిభ


లాస్య రెడ్డి

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో కర్నూలు నగరానికి చెందిన విద్యార్థిని లాస్యరెడ్డి ఎంపీసీ విభాగంలో 982/1000 మార్కులు సాధించారు. కర్నూలు బాలాజీనగర్‌కు చెందిన వరద సుందరరెడ్డి, జేసుజాత దంపతుల కుమార్తె లాస్య రెడ్డి విజయవాడ శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో చదివి ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరచడంతో తల్లిదండ్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

టౌన్ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు..


విద్యార్థులతో ప్రిన్సిపాల్ సుంకన్న

కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు టౌన్ మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ సి.సుంకన్న తెలిపారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థుల అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుంకన్న మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 40 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 60 శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారన్నారు. ఇంటర్ ద్వితీయ ఎంపీసీ విభా గంలో ఎం.వైష్ణవి 961/1000, కే.జావీద్ 961 మార్కులు సాధించారన్నారు. అలాగే అబ్దుల్ మోహిద్ 959 మార్కులు, బైపీసీ విభాగంలో హరీష్‌గౌడు 960/1000, జి.వెంకటలక్ష్మి 944 మార్కులు సాధించారన్నారు. సీఈసీ గ్రూపులో ఎం.గాయత్రి 951 మార్కులు, ఎన్.వినయ్ కుమార్ 950 మార్కులు సాధించారన్నారు. హెచ్ఈసీ విభాగంలో ఎం.సందేష్ కుమార్ 950, కే.ఆయేషా 938 మార్కులు, ఒకేషనల్ కోర్సుల్లో ఓ.ఏ విభాగంలో ఎం.ఆనంది 950, ఎం. మానస 955, పి.రజియా 945 మార్కులు సాధించారన్నారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో బి.పావని 458మార్కులు, పి.లలితా రాణి 454, ఆర్.వైష్ణవి 433 మార్కులు సాధించారన్నారు. బైపీసీ విభాగంలో టి.రేణు విజయ 429, డి.నందిని 406, సిఈసీలో కళ్యాణి 421/500 మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సుంకన్న, అధ్యాపకులు అభినందించారు.

చిన్నటేకూరు బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో..


కర్నూలు(ఎడ్యుకేషన్), ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్ష ఫలితాల్లో చిన్నటేకూరు డా.బీఆర్ అంబేడ్కర్ ఐఐటీ మెడికల్ అకాడమి వంద శాతం ఫలితాలు సాధించినట్లు డైరెక్టర్ డి.రామసుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు. సీనియర్ విభాగంలో 109 మందికి గానూ.. 109 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. జూనియర్ విభాగంలో 97 మందికి గానూ 96 మంది పాసై 98.97 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి అభినందించారు.

మండుతున్న ఎండలు

11 గంటలు దాటితే వీధులు నిర్మానుష్యం
10 గంటలకే రాజకీయ పార్టీల ప్రచారం ముగింపు


నిర్మానుష్యంగా ప్రధాన రహదారి

గోనెగండ్ల, ఏప్రిల్ 12: ఎండలు మండుతున్నాయి. 11 గంటలు దాటితే చాలు వీధులన్నీ నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. రాజకీయ పార్టీలు కూడా 11 గంటలకే ప్రచారాన్ని ముగిస్తున్నాయి. రెండు రోజులుగా చైత్ర మాసం ప్రారంభం కావడంతో ఎండల తీవ్రత పెరిగింది ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటిపోయాయి. మధ్యాహ్నం 11 గంటలు దాటితే జనం ఆరుబయటకు రావడం మానేశారు. దీంతో ప్రధాన వీధులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఎండ వేడిమికి తాళలేక రాజకీయ పార్టీలు కూడా ఉదయం 10 గంటలకే ప్రచారం ముగించుకొని సాయంత్రం ఐదు గంటలకు మళ్లీ ప్రచారం మొదలు పెడుతున్నాయి. కూల్‌డ్రింక్స్, చెరుకు రసం దుకాణాల దగ్గర మాత్రం జనం రద్దీ కనిపిస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి గోనెగండ్లలో ఎండ వేడిమికి తాళలేక పెద్ద కొండరాయి పగిలింది. ఎండ వేడిమికి బండరా యి పగలడం జిల్లా వ్యాప్తంగా అప్పుడు సంచలన సృష్టించింది. ఈ సారి కూడా అంతే స్థాయిలో ఎండలు మండుతుండడంపై జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏప్రిల్‌లోనే ఈ విధంగా ఎండలు మండిపోతుంటే ఇక మే నెలలో పరిస్థితి ఏంటని జనం ఆందోళన చెందుతున్నారు.


గత ఏడాది ఎండవేడికి పగిలిన కొండ రాయి

'రౌడీలాంటి ఎమ్మెల్యే అవసరమా..?'


విజయ చిహ్నం చూపుతున్న నాయకులు

ఆదోని, ఏప్రిల్ 12: ఆదోని పట్టణానికి సాయిప్రసాద్ రెడ్డి లాంటి రౌడీ ఎమ్మెల్యే అవసరమా అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథి అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో స్థానిక జేబీ గార్డెన్‌లో పార్థసారథి, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజుల పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, పార్థసారథి, పంచ లింగాల నాగరాజులు మాట్లాడారు. కబ్జాలకు అలవాటుపడిన ఎమ్మెల్యేను ఇంటికి సాగనంపాలని అన్నారు. ఆదోని అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నిస్తే తన బ్యాచ్‌తో దాడులు చేయించడం పరిపాటిగా మారిందన్నారు. ఏపీ బాగుపడాలంటే సైకిల్ ప్రభుత్వం రావాలని, సైకోను ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తిన కుబేర్‌నాథ్, భూపాల్ చౌదరి, వెంకటేష్ చౌదరి, రంగన్న, రంగస్వామి, వెంకటేష్, శ్రీనివాస ఆచారి, షాదికా బేగం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పోటీలో తప్పకుండా ఉంటా: తిక్కారెడ్డి


మేళిగనూరులో పూజల్లో పాల్గొన్న తిక్కారెడ్డి

కౌతాళం, ఏప్రిల్ 12: రానున్న ఎన్నికల్లో తాను తప్పక పోటీ చేస్తానని తెలుగుదేశం పార్టీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి తిక్కారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మేళిగనూరు గ్రామంలో వెలిసిన రామలింగేశ్వర స్వామి వారిని శుక్రవారం నియోజకవర్గ టీడీపీ నేతలతో కలిసి దర్శించుకున్నారు. వీరికి మండల నాయకులు, ఆలయ పూజారులు స్వాగతం పలికి స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ మేలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తాను నియోజకవర్గం నుంచి తప్పక పోటీ చేసి తీరుతానని, కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఆయన వెంట మండల నాయకులు చెన్నబసప్ప, అడివప్పగౌడ్, కోట్రేష్‌గౌడ్, వెంకటపతిరాజు, కురుగోడు తదితరులు ఉన్నారు.

మద్యం రవాణను అరికట్టాలి

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 12: ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రవాణా కాకుండా అరికట్టాలని సెబ్ అనంతపురం జోన్ డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని సెబ్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సెబ్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి మద్యం రాష్ట్రంలోకి రాకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు. ఆయన వెంట స్థానిక సీఐ భాస్కర్ రెడ్డి, సెబ్ సీఐ రవిచంద్ర, ఎస్ఐ సత్యనారాయణలు ఉన్నారు.

కమ్యూనిస్టులకు మద్దతు ఇవ్వండి

పత్తికొండ టౌన్, ఏప్రిల్ 12: ఇండియా కూటమి మద్దతుతో బరిలో నిలిచిన కాంగ్రెస్, కమ్యూనిస్టు అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పత్తికొండ సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి రామచంద్రయ్య న్యాయవాదులను కోరారు. శుక్రవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులను ఆదరించాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రంగస్వామి, న్యాయవాదులు ఈరన్న, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ చంద్రశేఖర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, సీపీఐ నాయకులు రాజాసాహేబ్ పాల్గొన్నారు.

టీడీపీ కూటమితోనే ప్రజా సంక్షేమం

తుగ్గలి, ఏప్రిల్ 12: టీడీపీ కూటమితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట్రాముడు అన్నారు. శుక్రవారం చిన్న జొన్నగిరి, జొన్నగిరి, దేశాయితండా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టో సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వెంకటస్వామి, మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి, తిరుపాల్ నాయుడు, బాలన్న, శివరాముడు చౌదరి, సురేష్ చౌదరి, బాలన్న పాల్గొన్నారు.

వైభవంగా పెద్దమ్మవ్వ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

తుగ్గలి, ఏప్రిల్ 12: భక్తుల ఇలవేల్పు.. పెద్దమ్మవ్వ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం నల్లగుండ్లలో నూతనంగా నిర్మించిన దేవాలయం ప్రారంభోత్సవంతోపాటు పెద్దమ్మ అమ్మవారి విగ్రహానికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ఠించారు. అలాగే కలశ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు.

13 మంది వలంటీర్ల రాజీనామా

ఆదోని టౌన్, ఏప్రిల్ 12: పట్టణంలోని 20వ వార్డు ఆర్టీసీ కాలనీ ప్రాంతంలోని రెండు సచివాలయాలలో వలంటీర్లుగా పని చేస్తున్న 13 మంది శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను సచివాలయం అడ్మిన్ స్వర్ణకళకు అందజేశామని వారు చెప్పారు.

ఇంటర్‌లో విజయ ఢంకా

పరీక్షల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు


ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన ఆదోని అక్షరశ్రీ కళాశాల విద్యార్థులు


ప్రతిభ చాటిన విద్యార్థులతో జ్యోతిర్మయి కళాశాల అధ్యాపకులు

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ ఇంటర్‌లో 78శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం ఇంటర్‌లో 58శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ద్వితీయ ఇంటర్‌లో 55.54 శాతం ప్రథమ ఇంటర్‌లో 28.38 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 12: మండల పరిధిలోని కడివెళ్ల మోడల్ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 84 మంది విద్యార్థులకు గాను 32 మంది విద్యార్థులు పాసై 38.10 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు ప్రిన్సిపాల్ రాఘవేంద్రారెడ్డి తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో 55 మంది విద్యార్థులకుగాను 25 మంది విద్యార్థులు పాసై 46శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు తెలిపారు.

కౌతాళం, ఏప్రిల్ 12: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కౌతాళం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 89 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 12 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 73 మందికిగాను 24మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలిపారు.


నిఖిత 984/1000


ఎం. ఇందు 983/1000


శ్రావణి 953 /1000

గోనెగండ్ల, ఏప్రిల్ 12: ఇంటర్ జూనియర్, సీనియర్ పరీక్ష ఫలితాల్లో గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. జూనియర్ ఇంటర్‌లో 105 మంది విద్యార్థులకు గాను 95 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. సీనియర్ ఇంటర్‌లో 113 మందికి గాను 105 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 91 మందికి గాను 65 మంది విద్యార్థులు, సీనియర్ ఇంటర్‌లో 73 మందికి గాను 57 మంది పాస్ అయ్యారు.

ఆస్పరి, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాలో మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 71 మందిగాను 46 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం 65 శాతం ద్వితీయ సంవత్సరం 72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో మొదటి సంవత్సరం 90.6 శాతం, ద్వితీయ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ఎస్‌వో స్మైలీ తెలిపారు.

ఆదోని (అగ్రికల్చర్), ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రైవేట్ కళాశాలదే ఫలితాల్లో హవా కొనసాగింది. పట్టణంలోని అక్షరశ్రీ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఏడాది ఫలితాల్లో విజయ దుందుభి మోగించింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కేఎం జయశ్రీ 465/470, కృష్ణశ్రీ 464/470, జూనియర్ బైపీసీ విభాగంలో అనూష 433/440, సనాఖాన్ ఆలియా 429/440, సీనియర్ ఎంపీసీ భాగంలో నిఖిత 984/1000, సీనియర్ బైపీసీ విభాగంలో ఎం.ఇందు 983/1000 మార్కులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ మేఘనాథ్ రెడ్డి తెలిపారు. సీనియర్ ఎంపీసీలో 96%, సీనియర్ బైపీసీలో 94% ఉత్తీర్ణత సాధించారన్నారు.

ఆదోని (అగ్రికల్చర్), ఏప్రిల్ 12: పట్టణంలోని నేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఎంపీసీలో జీఎల్ఎన్ రెడ్డి 859/1000, సీఈసీ గ్రూపులో జీ మహిశ్వరి 439/1000 మార్కులు సాధించగా, జూనియర్ ఎంపీసీలో దివ్య 458/470, లక్ష్మీనారాయణ 450/470, సీఈసీ గ్రూపులో పీ హసీనా 558/570, జీ శృతి 465/470 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి తెలిపారు.

ఆదోని (అగ్రికల్చర్), ఏప్రిల్ 12: పట్టణంలోని డాక్టర్ జ్యోతిర్మయి జూనియర్ కళాశాలలో శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో వీరాంజనేయులు 979/1000, లిఖిత 977/1000 మార్కులు సాధించగా సీనియర్ ఎంఈసీలో నందివర్ధన 929/1000, సీనియర్ సీఈసీలో 899/1000 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ మురళీబాబు, ప్రిన్సిపాల్ వీరేష్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఖైసర్ జహాన్ 464/470, జూనియర్ ఎంఈసీలో తస్మెశ్రీ 485/500, ఉమాదేవి 481/500 మార్కులు సాధించారు.

హొళగుంద, ఏప్రిల్ 12: ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో హొళగుంద ప్రభుత్వం జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో సత్తా చాటారని ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు. మొదటి సంవత్సరం 167 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 70 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం 158 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 90 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

దేవనకొండ, ఏప్రిల్ 12 : ఇంటర్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో దేవనకొండ జూనియర్ కళాశాల మొదటి స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శర్మ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 102 మంది విద్యార్థులకు గాను 96 మంది పాస్ అయ్యారు. మొదటి సంవత్సరం 98 మంది విద్యార్థులకుగాను 94 మంది పరీక్షలు రాయగా 32 మంది ఉత్తీర్ణత సాధించారు.

పత్తికొండ, ఏప్రిల్ 12 : ఇంటర్ ఫలితాల్లో పత్తికొండలో 50.4శాతం ఉత్తీర్ణత వచ్చింది. పత్తికొండ జూనియర్ కళాశాల, మోడల్‌స్కూల్, కస్తూరిబా పాఠశాల, గురుకుల బాలికల పాఠశాలతోపాటు ప్రతిభ జూనియర్ ప్రైవేట్ కళాశాలలు కలుపుకుని 508 మంది విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాశారు. అందులో 256 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల 39.7 శాతం, కస్తూరిబా పాఠశాల 75 శాతం, గురుకుల బాలికల పాఠశాల 67.4 శాతం, మోడల్‌స్కూల్ 54.8 శాతం, ప్రతిభా కళాశాల 48.7శాతం ఉత్తీర్ణతను సాధించాయి.

వెల్దుర్తి, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో డా.బీఆర్అంబేడ్కర్ గురుకులం విద్యార్థినులు సత్తా చాటారు. ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన మాట్లాడుతూ జూనియర్ ఇంటర్‌లో 95 శాతం, సీనియర్ ఇంటర్‌లో 93 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ 51 శాతం, సీనియర్ ఇంటర్‌లో 34 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగభూషణంరెడ్డి జూనియర్ ఇంటర్‌లో తెలిపారు. కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయంలో జూనియర్ ఇంటర్‌లో 52 శాతం, సీనియర్ ఇంటర్‌లో 37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ షాకీరాబేగం తెలియజేశారు.

తుగ్గలి, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఎంఈవో రమా వెంకటేశ్‌గౌడు, కేజీబీవీ ఎస్‌వో షాహీన్‌లు అన్నారు. కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థినులు మొదటి సంవత్సరంలో 30 మంది పరీక్షలు రాయగా.. 19 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం 26 మందికిగాను 19 మంది ఉత్తీర్ణత సాధించారు.

మంత్రాలయం, ఏప్రిల్ 12: మండలంలోని చిలకలడోన కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభను కనబరిచారు. ఇంటర్ ఎస్ఐటీ కోర్సులో ద్వితీయ సంవత్సరంలో 33 మంది పరీక్ష రాయగా.. 28 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 36 మందికిగాను 27 మంది ఉత్తీర్ణులయ్యారు. రచ్చుమర్రి మోడల్ స్కూల్‌లో ఇంటర్ రెండో సంవత్సరంలో 71 మంది పరీక్షలు రాయగా 17 మంది పాసయ్యారు. మంత్రాలయం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 79 మందికిగాను 11 మంది ఉత్తీర్ణత సాధించారు.

పెద్దకడుబూరు, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ మోడల్ పాఠశాలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరంలో 71 మంది విద్యార్థులకుగాను 64 మంది, ద్వితీయ సంవత్సరంలో 67 మంది విద్యార్థులకు గాను 50 మంది ఉత్తీర్ణత సాధించారు. కస్తూరిబా పాఠశాలలో 17 మంది విద్యార్థులకు గాను ముగ్గురు, రెండో సంవత్సరంలో ఏడుగురిలో ఒక్కరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

గోనెగండ్ల, ఏప్రిల్ 12: ఇంటర్ జూనియర్, సీనియర్ పరీక్ష ఫలితాలలో గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. జూనియర్ ఇంటర్‌లో 105 మంది విద్యార్థులకు గాను 95 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. సీనియర్ ఇంటర్‌లో 113 మందికి గాను 105 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 91 మందికిగాను 65 మంది, సీనియర్ ఇంటర్‌లో 73 మందికి గాను 57 మంది పాస్ అయ్యారు.

మాట ఇస్తున్నా.. మీకు అండగా ఉంటా..

మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి


గౌడుగల్లు మహిళలతో మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి

కోసిగి, ఏప్రిల్ 12: 'మీకు మాట ఇస్తున్నా.. కష్టాల్లో మీకందరికి అండగా ఉంటా' అని మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం జుమాలదిన్నె, గౌడుగల్లు, నేలకోసిగి, వందగల్లు, దుద్ది గ్రామాల్లో టీడీపీ ప్రచారం నిర్వహించారు. ఎన్.రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి ఆయన కుటుంబ సంపాదన చూసుకున్నారని, అభివృద్ధి ఎక్కడా చేయలేదన్నారు. అనంతరం గౌడుగల్లులో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ చేపడుతున్న సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ తోవి రామక్రిష్ణ, మండల కన్వీనర్ జ్ఞానేష్, చింతలగేని నర్సారెడ్డి పాల్గొన్నారు.

బీసీలే టీడీపీ బోన్ : జయనాగేశ్వర రెడ్డి


ముగతిలో మాట్లాడుతున్న బీవీ జయనాగేశ్వరరెడ్డి

నందవరం, ఏప్రిల్ 12: బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదని, టీడీపీకి బ్యాక్ బోన్‌లని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు అన్నారు. శుక్రవారం ముగతి గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు పెద్ద పీట వేసిందని టీడీపీ అని గుర్తు చేశారు. వైసీపీ ఎన్ని పథకాలు ప్రవేశపెట్టిన వచ్చే ఎన్నికల్లో దుకాణం సర్దుకోక తప్పదన్నారు. అనంతరం మహిళలతో నిర్వహించి ముఖాముఖిలో పాల్గొన్నారు. ఇంటింటి తిరిగి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీ సంజీవకుమార్, టీడీపీ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముగతి ఈరన్నగౌడు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాయి మాధవరావు, రైస్‌మిల్ నారాయణరెడ్డి, కాశీంవలి, మండల పార్టీ కన్వీనర్ డీవీ రాముడు పాల్గొన్నారు.

'ఎన్నికలకు ముందు రోడ్లు వేయడమేంటి?'

కోసిగి, ఏప్రిల్ 12: ఎన్నికల ముందు రోడ్లు వేయడమేంటని కర్నూలు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి, సాగునీటి సంఘం మాజీ చైర్మన్ పల్లెపాడు రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ తోవి రామక్రిష్ణ, మండల కన్వీనర్ జ్ఞానేష్ అన్నారు. శుక్రవారం కోసిగిలోని టీడీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధికి టీడీపీ ఎప్పుడూ అడ్డు కాదని అన్నారు. సజ్జలగుడ్డం, మూగలదొడ్డి, జంపాపురం, తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు వేస్తూ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో నరసింహులు, తిక్కయ్య, నర్సన్న, కోడుముక్కుల రఘు, నాగిరెడ్డి, ముత్తన్న, నాగేంద్ర, వెంకటరెడ్డి, శ్రీను, గోపాల్ పాల్గొన్నారు.

టీడీపీలోకి 110 కుటుంబాలు

హొళగుంద, ఏప్రిల్ 12: హొళగుంద మండలంలోని అయోధ్యనగర్, వడ్డే కాలనీకి చెందిన 110 కుటుంబాలు శుక్రవారం టీడీపీలో చేరాయి. టీడీపీ యువనాయకుడు గిరి మల్లేష్ గౌడ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవింద గౌడ్, మండల కన్వీనర్ తిప్పయ్య, మైనారిటీ నాయకుడు ఎండీ ఆదాం, జేపీ పొంపాపతి, బీజేపీ నాయకుడు ప్రసాద్ పాల్గొన్నారు.

ఎర్రన్న కుటుంబానికి అండగా ఉంటాం

మంత్రాలయం, ఏప్రిల్ 12: మండలంలోని మాదవరం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ కార్యకర్త గజ్జల ఎర్రన్న కుటుంబానికి అండగా ఉంటానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి అన్నారు. ఎర్రన్న శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. రఘునాథరెడ్డి ఆయన ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేశన్న, కౌలుట్లయ్య, బొమ్మిశెట్టి రామయ్య, బోయ నాగరాజు, భీమిరెడ్డి, తిక్కయ్య, ఈడిగ రాగప్ప పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మద్దికెర, ఏప్రిల్ 12: వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి శ్రీలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా అన్నారు. శుక్రవారం మండలంలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉపయోగించడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది గాయత్రీ ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

మద్దికెర, ఏప్రిల్ 12: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బసినేపల్లి, మదనంతపురం గ్రామాల్లో సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటును వేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సహించేది లేదని హెచ్చరించారు.

టీడీపీతోనే నాయీ బ్రాహ్మణులకు న్యాయం

మద్దికెర, ఏప్రిల్ 12: రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణులకు న్యాయం జరగాలంటే మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుతోనే సాధ్యమని జిల్లా టీడీపీ నాయీబ్రాహ్మణుల సాధికారిక కన్వీనర్ మద్దికెర రామక్రిష్ణ అన్నారు. శుక్రవారం మద్దికెరలో రామకృష్ణను నాయీ బ్రాహ్మణుల సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణులు సత్యనారాయణ, ఎర్రిస్వామి, మంగళి శేఖర్, రామాంజనేయులు, తదితరులు ఉన్నారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

తుగ్గలి, ఏప్రిల్ 12: విషజ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి నూకరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలి ప్రభుత్వ వైద్యశాలను ఆయన తనిఖీ చేసి అనంతరం మామిళ్లకుంటలో డెంగీ జ్వరాలపై ప్రజలకు సూచనలు చేశారు. అలాగే రసాయనాలు పిచికారి చేయించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రవీణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

నేడు విస్తృత స్థాయి సమావేశం

దేవనకొండ, ఏప్రిల్ 12: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విస్తృత స్థాయి సమావేశం దేవనకొండలోని లక్ష్మీరంగా ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నట్లు టీడీపీ పట్టణ కార్యదర్శి మస్తాన్, తిమ్మయ్య, బాలకృష్ణ, సుభాన్ తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

బీసీలకు గుర్తింపు తెచ్చింది టీడీపీనే

వెల్దుర్తి, ఏప్రిల్, 11: మండలంలో రామళ్లకోట గ్రామంలో శుక్రవారం టీడీపీ మండల అధ్యక్షుడు బలరాంగౌడ్ ఆధ్వర్యంలో 'జయహో బీసీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజకీయ గుర్తింపు తెచ్చింది టీడీపీ పార్టీయేనని అన్నారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, జ్ఞానేశ్వర్‌గౌడ్, జయరాముడు, రమాకాంత్ రెడ్డి, రామకృష్ణ ఆచారి, శశి తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడికి ఓటే వజ్రాయుధం

దేవనకొండ, ఏప్రిల్ 12 : సామాన్య పౌరులకు ఓటే వజ్రాయుధమని తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి అన్నారు. శుక్రవారం దేవనకొండలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నీ ఓటు నీ భవిష్యత్తు అంశంపై బీఎల్వోలు, వీఆర్వోలతో ర్యాలీ చేశారు. ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యంగా తనకున్న ఓటు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో సురేష్‌బాబు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

పెద్దకడుబూరు, ఏప్రిల్ 12: చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. మూడు సార్లు ఎమ్మెల్యే గెలిచిన బాలనాగిరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలం చెందారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజవకవర్గానికి తాగునీరు, సాగునీరు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, ఏసేపు, హనుమంత రెడ్డి, మీసేవా ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, రాఘవేంద్ర స్వామి, ముక్కన్న, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధర్మాచరణతోనే మోక్షం

పెద్దకడుబూరు, ఏప్రిల్ 12: ధర్మాచరణతోనే మోక్షం దక్కుతుందని టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా శాఖ నిర్వాహకుడుడాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులోని శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానంలో ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ శశిరేఖ, రంగారెడ్డి, సుశీలమ్మ, విరుపాక్షిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.